

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 25 నవంబర్ 2025

పేజీలు 12


# మార్గదర్శకుని నీడలో.. మల్లానూరు ప్రేమ్‌కుమార్





ప్రభుత్వ పథకాలను వివరిస్తూ..

5లో..

## రేపే ఏపీఐఐసి డైరెక్టర్‌గా ప్రేమ్ కుమార్ ప్రమాణ స్వీకారం

**రాజకీయ దురంధరుడు మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో తెలుగుదేశం పార్టీ పుట్టిన నాటి నుంచి బాబు వెంటనే ఉండి ఆయన మాటనే బాటగా నడిచి.. అంచలంచ లుగా ఎదిగి రేపు ఏపీఐఐసీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న మల్లానూరు ప్రేమ్ కుమార్ పై ప్రత్యేక కథనం.** //కుప్పం, మేజర్‌న్యూస్//

### లోకేష్‌కు నమ్మిన బంటు..

పార్టీలో అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను ఓ వైపు పాటిస్తూ .. యువ నాయకులు నారా లోకేష్ అప్ప గించే బాధ్యతలను, పనులను అవలీలగా చేసేవారు. కుప్పంలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో జరిగే పార్టీ సమావేశాలకు, ఎన్నికలకు ముందుండి పార్టీ అప్పగించే బాధ్యతలను నెరవేర్చేవాడు. ఎన్ని వ్యయ ప్రయాసాలు వచ్చినా ప్రతి మహానాడు, పార్టీ కార్యక్రమా లకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను తీసుకెళ్లి అసలైన నాయకుడిగా ఎదిగాడు. వాల్మీకి సామాజిక వర్గంలో ఇప్పటికీ అతను అంటే ఓ నమ్మకముగా నిలిచాడు.

**రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన సాధారణ వ్యక్తి**

**తండ్రి,చిన్నాన్న రాజకీయ వారసత్వం పునికిపుచ్చుకొన్న నాయకుడు మల్లానూరు ప్రేమ్‌కుమార్**



## వైభవంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి రథోత్సవం

### భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు.**

..వివరాలు 8లో..



## గిరిజన సమస్యలను పరిష్కరించండి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఉన్న గిరిజనల సమస్యలు తీర్చండి అంటూ జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ను సోమవారం జిల్లా కలెక్టరెట్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి గ్రామంలోని గిరిజనలతో కలిసి వినతి పత్రం అందించారు.ఇటీవల శిరసనంబేడు గ్రామం నందు ఎం.ఈ.ఎస్.ఈ పార్క్ కు భూములు కేటాయించారు.అదే భూమిలో దాదాపు 20 ఎకరాలకు పైగా గిరిజనులు సాగు చేస్తున్నారని,అదే గ్రామానికి చెందిన అన్నంగి చంద్రయ్య అనే వ్యక్తి భీనామీలు పేరుతో పట్టాలు తీసిస్తామని మోసం చేసి తన భీనామీల పేరు మీద పట్టాలు చేసుకొని ఏ.పీ.ఎస్ ద్వారా వచ్చిన పారితోషకమును అతను తీసుకున్నారని కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదు లో వారు పేర్కొన్నారు.ఈ సమస్యను త్వరగతిన పరిష్కారించి గిరిజనులకు నాయ్యం చేయాలని వారు కోరారు.



4 లో

## రైతన్నా.. మీకోసంలో చిత్తూరు కలెక్టర్

## పిజిఆర్‌ఎస్‌కు 292 ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

2 లో

*సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్‌ఎస్ కార్యక్రమానికి 292 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.*



# పిజిఆర్ఎస్‌కు 292 ఫిర్యాదులు

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ కు 292 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ 292 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలన్నారు. ఆర్డీఓలు, జిల్లా అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించాలని, ఆయా మండలాలకు వెళ్ళినప్పుడు గ్రీవెన్స్ జాబితా సిద్ధంగా ఉంచాలని అధికారులకు చెప్పాలని, ఆర్డీవోలు, జిల్లా అధికారులు ఒకటి, రెండు అర్జీలను స్వయంగా తనిఖీ చేయాలన్నారు. దీని ద్వారా గ్రీవెన్స్ నాణ్యత తెలుసుకుని ఫీడ్ బ్యాక్ అందించాలని, యాదృచ్ఛికంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, డిఆర్ఓ, డిప్యూటీ కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ప్రత్యేక క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో నిర్వహించే ప్రత్యేక ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలు, వృద్ధులు తమ ఆధార్ కార్డులకు అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 21వ వార్డు మురుగన్ టాకీస్ రోడ్డు మరియు 12వ వార్డు షికారి కాలనీ నందు సోమవారం నవంబరు 24 నుండి 26 వరకు ప్రతి రోజు ఉదయం 10.00 గంటల సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడుతుందని



తెలియజేసారు. ఈ ఆదార్ క్యాంపుల యందు ఫోన్ నెం. లింక్, అడ్రస్ మరి యు పేర్ల మార్పులకు తగిన పత్రాలు సమర్పించి చేర్పులు,మార్పులు చేస్తుకోవలె ˚నదిగా మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ అవకాశాన్ని వెనుకబడినటువంటి గిరిజనులు ఎక్కువగా ఉన్న 21 వ వార్డ్ మురుగన్ టాకీస్ రోడ్డులో అంగన్వాడి స్కూల్ నందు మరియు 12వ వార్డు షికారి కాలనీ స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందని ఈ ప్రత్యేక క్యాంపు ఇంకా రెండు రోజులు పాటు జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రజలు మరియు వృద్ధులు వినియోగించుకోవలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం 21వ వార్డు కౌన్సిలర్ లావణ్య, సురేష్ మరియు రాష్ట్ర వంయకుల కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని తెలిపారు. 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి వేలు, 12వ వార్డు స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. కావున ఆధార్ ప్రత్యేక క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.

## ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం చిత్తూరు పుత్తూరు పెద్ద కనుమ వద్ద సోమవారం ఇటుకలు తీసుకుని వస్తున్న ట్రాక్టర్ బోల్తాపడగా ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతిచెందగా మరో మహిళ తీవ్ర గాయాలతో తిరుమల హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. కార్వేటి నగరం నుండి పుత్తూరుకు ఇటుకలు తీసుకుని వస్తున్న పెద్ద కనుమ వద్ద బోల్తా పడడంతో పుత్తూరుకు చెందిన కూలీలు తిరుణాకర్ కుమారుడు సతీష్ 21, గంగిరెడ్డి భార్య సెల్వి 50 వీరు అక్కడికక్కడే మృతిచెందినారు. మరో మహి ళ రాధా తీవ్ర గాయాలతో రుయా హాస్పిటల్ చికిత్స పొందు తుంది. ఏఎస్ఐ గోవిందస్వామి, ట్రెనింగ్ ఎస్సై రమేష్ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**నగర పాలక సంస్థ కమీషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు,



అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా పి.లోకేష్, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రంజిత్ భాషాని**

# కలిసిన కందాటి విశ్వేశ్వర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రంజిత్ భాషాని విజయవాడలో ఆయన కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ టీచింగ్ అసోసియేషన్ సమస్యలను ఆయనకు వివరించి పరిష్కరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ అసోసియేషన్ కార్యదర్శి మాధవ్ నివాస్, మహిళా కార్యదర్శి శిరీష, సంయుక్త కార్యదర్శి రాగ దీప్తి, మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.



## ఉరేసుకుని వృద్ధురాలు రాజేశ్వరి మృతి

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలో నివసిస్తున్న వృద్ధురాలు రాజేశ్వరి(70) ఉరేసుకుని మృతి చెందింది.ఎస్ఐ రామస్వామి కథనం మేరకు వివరాలు ఇలా.పట్టణంలోని గంగ



మిట్ట ప్రాంతంలో నివసిస్తున్న రాజేశ్వరి వివిధ రకాల పండ్లు విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తూ వస్తున్నారు.రాజేశ్వరికి సంతానం లేకపోవడంతో పాటు భర్త కూడా ఇదివరకే మరణించారు.ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ వస్తున్న రాజేశ్వరికి కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ వచ్చింది.ఈ నేపథ్యంలో అనారోగ్యం భరించలేక జీవితంపై విరక్తి చెందిన రాజేశ్వరి ఆదివారం రాత్రి ఉరేసుకుని మృతి చెందారు.దీనిపై మృతి చెందిన రాజేశ్వరి అక్క కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. రాజేశ్వరి మృతదేహాన్ని పోస్టుమార్టం,పంచనామా నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి చెప్పారు.

## శ్రీరామలో డ్రగ్స్ వినియోగంపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాల జాతీయ సేవ విభాగం, ఎస్ఎఫ్ఐ



విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గోవిందదామం ప్రెసిడెంట్ టెంకాయల దామోదర్, జనవిజ్ఞానవేదిక సెక్రటరీ రెడ్డెప్ప పాల్గొని డ్రగ్స్ కు బానిసైతే జీవితాలు సర్వనాశనం అవుతాయని, విద్యార్థులకు డ్రగ్స్ కు దూరంగా ఉంటూ లక్ష్య సాధనవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, జాతీయ సేవ విభాగం కన్వీనర్ చక్రిశ్రీధర్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కారం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని జక్కిదన సచివాలయానికి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు మండల ప్రత్యేక



అధికారి, జిల్లా సర్వేయర్ శాంతా రాజు తెలిపారు.ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నుండి జక్కిదన గ్రామ నివాసి అయిన మాధవ నాయుడు ఇంటి స్థలం మీదుగా సచివాలయానికి పైప్ లైన్ వేయడానికి మాధవ నాయుడు సుముఖతను వ్యక్తం చేయడంతో సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. అదేవిధంగా శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవాలయానికి భక్తుల సౌకర్యార్థం గ్రామపంచాయతీ నుండి పైప్ లైన్ వేయించి నీటి సరఫరా చేయవలెనని మాధవ నాయుడు కోరారు. కార్యక్రమంలో జక్కిదన పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై సంస్థాగత నిర్మాణం వేగం

**- ఏఐసీసీ పరిశీలకురాలు సుధా రామకృష్ణన్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ సంస్థాగత బలోపేతం లక్ష్యంగా సంఘటన్ శ్రీజన్ అభియన్ కార్యక్రమం భాగంగా ఏఐసీసీ పరిశీలకురాలు, తమిళనాడు ఎంపీ సుధా రామకృష్ణన్ పర్యటించారు. తిరుపతి జిల్లా డీసీసీ బాలగురవం బాబు అధ్యక్షతన, నియోజకవర్గం సమన్వయకర్త తలాపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు మరింత క్రమశిక్షణతో పనిచేయాలి. అన్నారు కాంగ్రెస్ పార్టీ బలం





సంస్థాగత నిర్మాణంలో ఉంది. శక్తివంతమైన బూత్ కమిటీలు పార్టీ విజయానికి పునాది. నాయకత్వం చెప్పిన దిశలో ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై, వారి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ సిద్ధాంతాలతో ముందుకు సాగే విధంగా బలోపేతం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు మదన్ మోహన్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, మురళి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాయకుల ఫయాజ్, ఎల్ ఎస్ యు వై జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, కేకేసి జిల్లా అధ్యక్షులు బి చిరంజీవులు, మైనారిటీ ఉపాధ్యక్షులు రాజిక్, కేకేసి ఉపాధ్యక్షులు కృపానందం, జిల్లా కార్యదర్శి ఇళయరాజా, ఎంకే మనీ, మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, తొట్టంబేడు మండల నాయకులు కామి నాగరాజు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం పెరుమాళ్ళ కండిగ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయానికి



ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ చేశారు. సోమవారం ఉదయం గ్రామంలో జరిగిన ఆలయ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పునాది రాయి వేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రప్రకాష్, విజయేంద్ర బాబు, జయచంద్రబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రైతన్న సేవలో కూటమి ప్రభుత్వం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న పథకాలను రైతన్న సేవలో కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలన నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, పశు సంవర్ధక శాఖ సిబ్బంది కూటమి నాయకులు గ్రామ గ్రామాన ఇంటింటికి వెళుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఇప్పటికే రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకంలో రూ.14 వేలు అందచేసినట్లు తెలిపారు. అదే విధంగా యూరియా కార్డుల ద్వార ప్రతి రైతుకు అందే విధంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాల సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**– పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు**



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా అమందూర్, ఎర్పేడు , కోబాక, కొత్త వీరాపురం, ఎండి పుత్తూరు గ్రామాలలో రైతన్న. మీకోసం ఐదుసూత్రాలు లబ్ది దారులకు సచివాలయం సిబ్బంది తో సమన్వయం చేసుకొని సీఎం పంపిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లేఖని అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ పేరం నాగరాజనాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి, అమందూర్ సర్పంచ్ గుణా యాదవ్, యూనిట్ ఇంచార్జ్ రవి నాయుడు, యూనిట్ ఇంచార్జి కేశినేని సుబ్రహ్మణ్యం, డైరెక్టర్ గాలి క్రిష్ణవేణి, యూనిట్ ఇంచార్జి రాచటి సుబ్రహ్మణ్యం, మేర్లపాక బూత్ ఇంచార్జ్, రమణ, ముసలిపేడు బూత్ ఇంచార్జి వై మనోహర్ నాయుడు ,నరేంద్ర, అగ్రికల్చర్ , పశు వైద్య అధికారులు తదితరులు పాలుగున్నారు.

## ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి




**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రజల ఫిర్యాదుల ను వెంటనే పరిష్కరించండి అని తాసిల్దార్ లోకనాథ పిళ్ళై అన్నారు ఎస్ఆర్ పురం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికల భాగంగా సమస్యల అర్జీలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మ్యుటేషన్ 2 రేషన్ కార్డు 3 దారి సమస్య 3 పొసిషన్ సర్టిఫికెట్ 15 ఇంటి స్థలం మంజూరు కొరకు 2 మొత్తం 25 అర్జీలు రాగా అందులో ఐదు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం అయినది మిగిలినవి దశలవారీగా పరిష్కరించబడునని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు అవస్థలు : కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రములోని రైతులు తీవ్రమైన అవస్థలుపడుతున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.మండలంలోని చిల్లకూరు వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయం దండగ అన్న సీయం చంద్రబాబు నాయుడు అదే ధోరణిలో వ్యవహారిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 18 నెలల్లో దాదాపు 16 ప్రకృతి వైపరీత్యాలు సంబవిస్తే ఏ ఒక్క రైతును కూడ కూటమి ప్రభుత్వం ఆదుకున్న దాఖలాలు లేవన్నారు.రైతులకు ఉచిత పంటల భీమా రద్దు, ఇన్పుట్ సబ్సిడీ రద్దు,పంటలకు లేని కనీస మద్దతు ధర,రైతులకు తగిన యూరియా సరఫరా చేయకపోవడంతో రాష్ట్రములోని రైతులు నానా అగచాట్లు పడుతున్నారున్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం మబ్రు హుస్సేన్‌కు సన్మానం



**పలమనేరు, మేజర్ న్యూస్:** ప్రతిభకు కొలమానం లేదు. ప్రతిభ చదువు రూపంలో ఉన్నా, స్పోర్ట్స్ రూపంలో ఉన్నా, ఎంటర్ ప్రిన్యూర్ రూపంలో ఉన్నా.... పలమనేరుకు పేరు తెచ్చే, ప్రతి ఒక్కరిని గుర్తిస్తాం..... వారిని సత్కరిస్తాం. వివరాలు...పలమనేర్ పట్టణంలోని, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల యందు, 9వ తరగతి చదువుతున్న, ఎస్ మబ్రు హుస్సేన్ మదనపల్లెలో జరిగిన, రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంటులో... చిత్తూరు జిల్లా తరపున, అండర్ 14 విభాగంలో సెలెక్ట్ అయ్యి ,మన పలమనేరుకు పేరు సంపాదించి పెట్టిన బబ్రు హుస్సేన్ ను...ఈరోజు, పలమనేర్ సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు మరియు వారి మిత్రబృందం అబ్బాయికి శాలువా, మెమెంటో, ఫ్లవర్ బొకే, నగదు అందించి అబ్బాయిని ప్రోత్సహించడం జరిగింది . మధుమోహన్రావు మాట్లాడుతూ.... పలమనేరు పరిధిలో స్పోర్ట్స్ లో కానీ.... చదువులో కానీ.... ఉన్నతంగా రాణించిన వారికి, ఈ విధమైన చిరు సత్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబ్జు, మరియు పలమనేర్ ఫుట్బాల్ ప్రెసిడెంట్ సి.ఎస్ నవీన్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. సన్మానం పొందిన తర్వాత అబ్బాయి తల్లిదండ్రులైన ఆలియా బేగం, అబ్దుల్ కలీం ఆనందానికి అవధులు లేకుండా పోయింది. కొసమెరుపు...సన్మానం పొందిన తర్వాత అబ్బాయి కళ్ళలో ఆనంద భాష్పాలు జాలువారాయి.

## రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మేజర్‌న్యూస్ :** రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పోటుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని పోటుపాళెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందిన అన్నదాత సుఖీభవ రైతులను కలసి రైతన్నసేవలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పంట వేసేందుకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతలు నగదును రైతులకు అందజేయడం జరిగింది. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. అన్నదాత సుఖీభవ ద్వారా నియోజకవర్గంలో 22 వేల మందికి 14 కోట్ల 83 లక్షలు అందిచామని అన్నారు. ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని అన్నారు. ఉద్యన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియచేశారు. రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలను 89 శాతం రాయతీతో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఇ గోపీనాయక్, పశు సంవర్ధక శాఖ ఎడి డాక్టర్ సురేష్, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లా చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, చిల్లకూరు పట్టాభిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, గుండాల లీలావతి, సోమిశెట్టి చెంచురామయ్య, నరేష్‌యాదవ్, అన్నరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ...**



**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని ప్రజా సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. బాలాయపల్లి లో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 72 విజ్ఞప్తులు రాగా 32 రెవెన్యూ, 19అన్నదాత సుఖీభవ, 21 పెన్షన్ కు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడం లో అలసత్వం వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ యం సి చైర్మన్ పునుగోటి విశ్వనాధం, మండలస్థాయి అధికారులు, నాయకులు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రాయి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ లు సీసీ నాయుడు, ప్రభాకర్ నాయుడు, వెంకట కృష్ణారెడ్డి,నాయకులు నల్లబోతుల మురళి, దాసరి రాజగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా విజేతగా కుప్పం బాలిక తేజశ్రీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా అండర్-14 యోగా పోటీలు గత రెండు రోజులుగా బాపట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శించిన ఈ పోటీల్లో కుప్పం నియోజకవర్గం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజశ్రీ రాష్ట్రస్థాయిలో ప్రాభవం చూపింది. చిత్తూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ పోటీల్లో పాల్గొన్న తేజశ్రీ అద్భుత నైపుణ్యంతో ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. సంపూర్ణ ఏకాగ్రత, కఠిన సాధనతో మెరుగైన ప్రదర్శన ఇచ్చిన తేజశ్రీ రాష్ట్రస్థాయి పోటీల్లో మూడవ స్థానాన్ని దక్కించుకుని రాష్ట్ర విజేతగా నిలిచింది. కుప్పం పట్టణంలోని 11వ క్లస్టర్ పరిధి జయప్రకాష్ రోడ్డులో నివాసం ఉండే తేజశ్రీ ఎనిమిదవ తరగతి విద్యార్థిని. రాష్ట్ర స్థాయిలో మెరిసిన తేజశ్రీ విజయవార్త తెలిసిన వెంటనే 11వ క్లస్టర్ ఇన్‌చార్జి కన్నన్ ఫోన్ ద్వారా ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. స్థానికంగా విద్యార్థిని విజయంపై ఉపాధ్యాయులు, సహపాఠులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో రైతన్నా మీకోసం కార్యక్రమం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి రైతులను సంప్రదించి వారి సమస్యలను తెలుసు కోవడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి దీప పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 29 వరకు జరిగే సర్వేకు రైతులు సహ కరించాలని ఆమె కోరారు. ఈ సర్వేలో మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖ, వీఆర్వో ఇంజనీరింగ్ సిబ్బంది ఒక టీంగా ఏర్పడి సర్వే చేయడం జరుగుతుందన్నారు.

## విదార్థులకు డ్రగ్స్, మెంటల్ హెల్త్ కార్యక్రమంపై అవగాహన



**చిత్తూరుక్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పిసిఆర్ ప్రభుత్వ హై స్కూల్‌లో సోమవారం డ్రగ్ అవేర్‌నెస్ మెంటల్ హెల్త్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో మత్తు పదార్థాల దుర్వినియోగం నివారణతో పాటు మానసిక ఆరోగ్యంపై స్పష్టత కల్పించేందుకు పాఠశాల తరఫున ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఇంద్రాణి, అలాగే కెరీర్ గైడెన్స్ మరియు మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు లలిత, శీల పాల్గొన్నారు. పాఠశాల హెచ్.ఎం., అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలిత మాట్లాడుతూ.... యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాటి వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ఒక్కసారి అలవాటు పడితే అది భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తుందో విపులంగా చెప్పారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం కోసం కుటుంబం, గురువులు, స్నేహితుల సహాయం ఎంత ముఖ్యమో విద్యార్థులకు సూచించారు.తదుపరి జీసిడిఓ ఇంద్రాణి మాట్లాడుతూ, చిన్నారుల రక్షణలో భాగంగా సేఫ్ అండ్ అన్‌సేఫ్ టచ్‌లు, అలాగే పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు పిల్లలు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి, తమ భద్రత కోసం ధైర్యంగా ముందుకు రావాలనే అంశాలను స్పష్టంగా వివరించారు. విద్యార్థులు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ హక్కులు, భద్రతను కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమం ముగిసిన అనంతరం హెచ్.ఎం. మాట్లాడుతూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సందేశాలను తమ జీవితంలో పాటించాలన్నారు.

## కోటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సాయి బాబా మందిరంలో సోమవారం నెల్లూరు వాసన్ ఐ కేర్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని విజయభాస్కర్ ప్రారంభించారు. నెల్లూరు వాసన్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు రవికుమార్, ఈశ్వర్ పవన్ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విచ్చేసిన కంటి సమస్యలతో బాధపడే వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ కోట మండలంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి పరీక్షల అనంతరం వారికి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో వివిధ గ్రామాల నుంచి 150 మంది కంటి సమస్యలు ఉన్నవారు హాజరు కాగా వారిలో 25 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం నెల్లూరుకు తరలించారు. మిగిలిన వారికి కంటి చుక్కల మందు ఇతర మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, ఎం విజయలక్ష్మి సాయి సంస్థాన్ నిర్వాహకులు, వాసన్ ఐ కేర్ పి. ఆర్. ఓ. లు కృష్ణా నరేష్,విడవలూరు. రమేష్ లు పాల్గొన్నారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**జిల్లాలో ఖరీఫ్, రబీసీజన్లకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది**

**రైతుల ఇంటింటి సందర్శన చేసి ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్దిని, తదితర అంశాలను రైతులకు వివరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్న రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సోమవారం ఉదయం గాజుల మండ్యంలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నా రు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఒకటిన్నర సంవత్సరంలో పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈపథకాలు, సౌకర్యాలు ప్రతి రైతు ఇంటి వద్దకే చేరేలా నేటి నుండి 29వ తేదీ వరకు గ్రామ సచివాలయం సిబ్బంది ఇంటింటికీ చేరి అవగాహన కల్పిస్తున్నారన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విఆర్ఓలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్‌ప్రాసెసింగ్, రైతులకు ప్రభుత్వం అందించే మద్దతు అంశాలపై రైతులకు వివరిస్తారన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా సంవత్సరానికి రూ.20,000 సహాయం నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో మూడు విడతల్లో జమ చేస్తోందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లకు అవసరమైన యూరియా సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉందనీ, ఎకరాకు కనీసం మూడు బస్తాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండగా, ఇప్పటివరకు 12,500 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు పంపిణీ చేశామన్నారు. రైతులు కనీసమద్దతు ధర కంటే తక్కువ ధరకు వరి/ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి రాకుండా ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. జిల్లాలోని 2600చెరువులను ముందుగానే మరమ్మత్తులు చేసి, కలుజులు శుభ్రం చేసి, వర్షాకాలానికి సిద్ధంగా చేశామని, ఈ సంవత్సరం వర్షాలు బాగా పడినందున రెండు పంటలు వేసుకునే అవకాశాలు కలిగాయని, బోర్లలో నీరుపెరిగే పరిస్థితి కూడా ఏర్పడిందన్నారు. భూసారం పెరగడం, ఖర్చులు తగ్గడం, దిగుబడి పెరగడం వంటి ప్రయోజనాల దృష్ట్యా రైతులు సహజ వ్యవసాయం వైపు మరింత ఆకర్షితులవుతున్నారు. ప్రభుత్వం దీనిని పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. లేబర్ కొరతను తగ్గించేందుకు సిహెచ్‌సిల ద్వారా తక్కువ ఖర్చుతో యంత్రాలను అందుబాటులోకి తెచ్చారన్నారు. డ్రోన్ సహాయంతో ఒక ఎకరాకు 6 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చుని, రోజుకు డ్రోన్‌తో 30ఎకరాలు వరకూ స్ప్రేయింగ్ సాధ్యమన్నారు. మామిడి, వేరుశనగ తదితర పంటలకు డ్రిప్/స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీపై అందిస్తున్నారన్నారు. మామిడి ధరలు పడిపోకుండా కేజీకి రూ.4 ప్రభుత్వ సహాయం కల్పించడంతో పాటు ప్రాసెసింగ్ యూనిట్లు రూ.6నుండి రూ.8 వరకు అదనంగా చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రతి రైతు ఏ పంటలు వేస్తున్నారనే వివరాలను "ఫార్మర్‌రిజిస్ట్రీ"లో నమోదు చేసి పంటబుకింగ్ వ్యవస్థను బలోపేతం చేశారని, పర్యటనల్లో రైతులను ప్రస్తావించి సమస్యలను రెవెన్యూ, వ్యవసాయ శాఖలు తక్షణమే గుర్తించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మకుండా, రైతుల కోసం ఎల్లప్పుడూ ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ప్రసాదరావు, రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మండల విఏఓ, విఆర్ఓలు, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టయోటా షోరూం వద్ద తరచూ ప్రమాదాలు

**వెహికల్ అండర్ బ్రిడ్జి కోసం ఎంపీ గురుమూర్తి కృషి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంటు పరిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండలం తూకివాకం, పన్నీరుకాల్వ, కొత్తకాల్వ, కొట్రమంగళం, వి.ఆర్.కండ్రిగ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు భద్రతా సమస్యలను వివరించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తిని ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు.



ఈ సమావేశంలో రేణిగుంట మాజీ జడ్పీటిసి తిరుమల రెడ్డి, తూకివాకం ఎంపిటిసి ఆనందరావు, వార్డుమెంబర్ శేఖర్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు. చిత్తూరు, నాయుడుపేట జాతీయ రహదారి (ఎన్.హెచ్-16)పై తూకివాకం సమీపంలోని టయోటాషోరూమ్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతిగా పెరిగిన వాహన రద్దీ కారణంగా సాధారణ ప్రజలు హైవే దాటడమే ఒక సవాలుగా మారిందన్నారు. సమీప గ్రామాల ప్రజలు రోడ్డు దాటే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు వరుసగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి విస్తరణతో వాహనాల వేగం పెరిగి ప్రమాదాల సంఖ్య కూడా పెరిగాయని ఎంపీకి తెలిపారు. వెహికల్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమస్యపై ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందిస్తూ ఇప్పటికే కేంద్ర రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ ప్రదేశంలో వెహికల్ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై పూర్తిస్థాయి సాంకేతిక నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించాల్సిందిగా మంత్రి గడ్కరీ ఆదేశించినట్లు ఎంపీ వెల్లడించారు. దీనికి సంబంధించి తమ కార్యాలయం నుంచి నిరంతరం ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు.

# అమ్మవారి భక్తులకు సేవలు

**బీసీ నాయకులు జగన్నాథం భక్తులకు పాలు బ్రెడ్ పంపిణీ**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద భక్తులకు సేవలు అందించేందుకు పాలు బ్లడ్ బిస్కెట్లను ప్రతి రోజు పంపిణీ చేస్తున్నామని తమ టిడిపి బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మిత్రబృందంతో కలిసి సేవ చేస్తున్నామని తెలిపారు.



తిరుచానూరు (అలివేలుమంగ పట్టణం) శ్రీ పద్మావతి అలివేలు మంగమ్మ కార్తీక బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు భక్తులకు పాలు బ్రెడ్ బిస్కెట్ ప్యాకెట్లను ముమ్మడి సురేష్ కుమార్ రెడ్డి, శంకరమ్మ, కోలాటం లక్ష్మి, నారాయణస్వామి, అల్లేమ్మల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. జగన్నాథం మాట్లాడుతూ తిరుచానూరు (అలివేలు మంగ పట్టణం)లో జరిగే పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు భక్తులకు పాలు బ్రెడ్డులను అందజే ఇస్తున్నామని సమస్త సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేస్తున్నామని అమ్మవారి సన్నిధిలో భక్తులకు ఇలాంటి సేవలు అందించేందుకు అందరికీ ఆసక్తిని అమ్మవారు అందించాలని కోరుకుంటూ అందరూ బాగుండాలి అందులో నేనుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ చంద్రమౌళి, అభయ హస్త గోవింద సేవ మండలి సభ్యులు, జగన్నాథం కుటుంబ సభ్యులు మున్సిపల్ పార్కు పతాంజలి యోగ బృందం పాల్గొని ఈ పంపిణీ కార్యక్రమాన్ని శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో విజయవంతంగా చేస్తున్నామని తెలిపారు.

# ప్రాంగణ ఎంపిలలో కేడిసి విద్యార్థుల ప్రభంజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 238 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. కుప్పం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం బంధన్ బ్యాంక్, ఎంఆర్ ఎఫ్ (అర్కోనం) జిఐ గ్రూప్, టాటా ఎలక్ట్రానిక్స్, మ్యాన్‌పవర్ గ్రూప్ హెూసూరు వయేవ ఇనోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ వారు డిగ్రీ విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో 238మంది ఉద్యోగులకు ఎంపికైనట్లు కళాశాల వైస్‌చైర్మన్ సాగర్‌రాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను ఆయన అభినందించారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలలో దశలవారీగా జరిగిన ప్లేస్మెంట్ మరియు ట్రైనింగ్ కార్యక్రమాలు తమ విజయానికి ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.సుధారాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ పార్దిబన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ డైరెక్టర్‌కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రంజిత్ భాషను ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్‌టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సమర్పించారు. ఈ మేరకు సోమవారం ఆయనను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో ఉమ్మడి చిత్తూరు చిత్తూరు నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, కార్యదర్శి మాధవ్ నివాస్, మహిళా కార్యదర్శి శిరీష, సంయుక్త కార్యదర్శులు రాగదీప్తి, మనోజ్ రెడ్డి ఉన్నారు.



# "కాళ్లు కష్టపడితేనే.. ఒళ్ళు సుఖపడుతుంది"

**ఆరోగ్యవంతుడే నిజమైన సంపన్నుడు**
**విజయవంతంగా ముగిసిన "హాకింగ్స్ మారథాన్2025 : పాఠశాల కరస్పాండెంట్ హాఫీజ్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం స్థానిక హాకింగ్స్ పాఠశాలలో నిర్వహించిన మారథాన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందనిపాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ హాఫీజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సురేష్ మునిరత్నం విచ్చేసారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ, ప్రతి ఒక్కరూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేస్తే.. ఆసుపత్రులకు దూరంగా ఉండచ్చు అన్నారు. అనంతరం పచ్చరంగు పతాకాన్ని ఊపి "ఆరోగ్యమే మహాభాగ్యం" అంటూ "మారథాన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల వ్యవస్థాపకులు హాఫీజ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ వారి యొక్క జీవన గమనంలో ఎన్నో అనారోగ్య సమస్యలకు, ఒత్తిడికి గురవుతుంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు క్రిష్ణగిరి రోడ్డు కుప్పం షాదీమహల్ సర్కిల్ నుండి హాకింగ్స్ పాఠశాల వరకు "మారథాన్"ను కార్యక్రమాన్ని కొనసాగించారు.




విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కొద్ది దూరం నడిస్తేనే అలుపు, ఆయాసానికి గురవుతుంటారు అలాంటిది దాదాపు 4.7కిలోమీటర్ల మారథాన్ కొనసాగించడం గొప్ప విషయంగా భావించి హర్షం వ్యక్తం చేశారు. "కాళ్లు కష్టపడితేనే ఒళ్ళు సుఖపడుతుందని" ఆరోగ్యవంతుడే నిజమైన సంపన్నుడన్నారు. పాఠశాల ప్రిన్సిపల్, దర్శకులు షబీర్ మాట్లాడుతూ ఏ పోటీలోనైనా పాల్గొని విజయం పొందాలంటే ప్రతి రోజు సాధన చేయాలని, అందుకు కొంత సమయాన్ని కేటాయించాలని హితవు పలికారు. అప్పుడే మనల్ని ఏ విజయమైనా వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరొక పాఠశాల దర్శకులు రఫిక్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి, ఆనందంగా జీవించడానికి, జబ్బులను జయించడానికి జాగింగ్, వాకింగ్ అత్యసరమని ప్రబోధించారు. ఈ "మారథాన్" కార్యక్రమంలో పాల్గొని విజయాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులను హాఫీజ్ అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ "మారథాన్" కార్యక్రమం విజయవంతంగా పూర్తి అవ్వడానికి ప్రధాన కారకులు ట్రాఫిక్ నిబంధనలకు సహకరించిన పోలీస్ సిబ్బంది వారికి, రైల్వేఅండర్ బ్రిడ్జ్ శుభ్రపరచడానికి సహకరించిన మున్సిపల్ సిబ్బందికి, రైల్వే డిపార్ట్మెంట్ వారికి, మీడియా మిత్రులకు హాఫీజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు అరుణాసింగ్ చౌహాన్, గౌతమన్, కిండర్ గార్టెన్ కో-ఆర్డినేటర్ నదియా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# మార్గదర్శకుని నీడలో ఎదిగిన మల్లానూరు ప్రేమ్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

**ఆది నుండి బాబు వెంటే ప్రేమ్ కుమార్...** 1989లో చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గాన్ని ఎంచు



కొని కుప్పానికి వచ్చిన తొలినాళ్ల నుంచి మల్లానూరుకు చెందిన ప్రేమ్‌కుమార్ బాబు వెంటే..నడిచి బాబు మాటనే బాటగా చేసుకొని నడిచిన వ్యక్తి ప్రేమ్ కుమార్.. తొలి నాళ్లలో 1989 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున ఓటర్లకు స్లిప్పులు ఇవ్వడంతో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ప్రేమ్‌కుమార్ తర్వాత 1994లో బూత్ ఏజెంట్ గాను 2004 నుండి 2014 వరకు పంచాయతీ పార్టీ అధ్యక్షులుగాను, ఏరియా ఇన్చార్జిగా, తర్వాత నియోజకవర్గ కో-ఆర్డినేషన్ కమిటీలో చోటు, మండల పార్టీ అధ్యక్షులుగాను అనేకమార్లు బాబు మన్ననలు పొందారు. 2014 -2019 పార్టీ అధికారంలో రావడంతో పంచాయతీ పార్టీ అధ్యక్షుడిగా మరలా కొనసాగారు. 2019లో పార్టీ ఓటమిపాలు కావడంతో కుప్పం మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికై వైసీపీ పాలనపై తిరుగుబాటు చేసి.. వైసీపి దౌర్జన్యాలకు,కేసులకు భయపడకుండా.. ఎవరూ ముందుకురాని సమయంలో పార్టీకి గట్టిగా నిలబడిన నేత మల్లనూరు ప్రేమ్ కుమార్. తాజాగా మండల అధ్యక్షులకు పార్టీలో ఇచ్చే ర్యాంకులలో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానంలో నిలిచి ప్రేమ్‌కుమార్ తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ఎక్కడ బేష జలాలకు పోకుండా అందరి నాయకులను కలుపుకుంటూ కిందిస్థాయి వారికి ఆదేశాలు ఇస్తూ పైస్థాయి వారి ఆదేశాలను పాటిస్తూ కొనసాగారు. పార్టీ ఏ పని చెప్పినా ఏ మార్గం చూపిన అదే బాటలో నడుస్తూ... పార్టీ నాయకత్వానికి నమ్మకస్తుడిగా ఎదిగారు. పలుమార్లు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిల హయాంలో ఆ పార్టీ నాయకులు ఎన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టిన ప్రేమ్ కుమార్ మాత్రం పార్టీనివీడక.. తొనక్క.. బెదరక ధీరుడుగా తెలుగుదేశం వైపు ఎదురొడ్డి నిలబడ్డాడు. ఈ క్రమశిక్షణ ధీరత్వాన్ని మెచ్చి అధినేత చంద్రబాబు నాయుడు ప్రేమ్‌కుమార్‌కు ఏపీఐఐసీ డైరెక్టర్‌గా పదవి కట్టబెట్టారు.

**మల్లానూరు ప్రేమ్‌కుమార్ అంటే ఒక నమ్మకం...** మల్లానూరు ప్రేమ్‌కుమార్ అంటే తెలుగుదేశం పార్టీలో, జనంలో ఒక ప్రత్యేక నమ్మకం ఏ కష్టం వచ్చినా పార్టీ శ్రేణులు అన్నా అంటే నేనున్నానంటూ... క్షణాల్లో ప్రత్యక్షమై వారికి అండగా చూస్తున్నాడు. ఎవరైనా పేదలు, పెళ్లిళ్ళు, ఆసుపత్రులు అంటే ఆర్థికంగా సహాయపడేందుకు ఎప్పుడు ప్రేమ్‌కుమార్ వెనుకడుగు వేయలేదు. పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్షాలు తెలుగుదేశం పార్టీ శ్రేణుల పై కేసులు పెట్టిన ఇతరాత్రాలుగా ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి అన్నా అనిపించుకున్నాడు. అంతే కాకుండా తన సొంత సామాజిక వర్గమైన వాల్మీకి నియోజకవర్గస్థాయిలో మొదటి నాయకుడిగా నిలిచాడు. వాల్మీకికులస్తుల తరపున ప్రభుత్వాలపై పోరాడి కమ్యూనిటీ భవనం తేవడం, వాటి నిర్మాణాలు పూర్తి చేయడంలో ప్రేమకుమార్ తన ప్రత్యేక చొరవ చూపారు.




దీంతో నియోజకవర్గంలోని వాల్మీకులు అంతా 'మా నాయకుడు ప్రేమ్ కుమార్' అనే స్థాయికి ఎదిగాడు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చి.. క్రమశిక్షణతో ఎదిగిన నాయకుడు. అసలే జమీందారీ కుటుంబం ఆపై తండ్రి తండ్రి గుణశేఖర్ నాయుడు రెండు సార్లు సర్పంచ్‌గా.. చిన్నాయన చంద్రశేఖర్ నాయుడు20 సంవత్సరాలకు పైగా సింగిల్ విండో ప్రెసిడెంట్‌గా పని చేసిన అనుభవాలు ప్రత్యేక గుర్తింపులుగా ఉన్నప్పటికీ ప్రేమ్ కుమార్ ఎక్కడ గర్వానికి పోకుండా పార్టీలో ఓ కార్యకర్తలా నిరంతరం పోరాడి తనకంటూ ఓ స్థాయిని సంపాదించుకున్నాడు. నమ్మకానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి... నేడు ఏపీఐఐసీ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. పార్టీలో క్రమశిక్షణతో ఉండడంతో పుష్కలంగా నాయకుల అండదండలు, నమ్మకంగా ఉండడంతో కార్యకర్తల సహకారం ప్రేమ్‌కుమార్‌కు మెండుగా ఉంది. దీంతో ఆయన ఎన్నికలప్పుడు స్లిప్పులు పంచే స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఏపిఐఐసి డైరెక్టర్‌గా ఎదిగారు. తన అభిమానులైతే ప్రేమ్ కుమార్‌కు మరింత ప్రాధాన్యం ఇచ్చే పదవి ఇవ్వాలని ఆకాంక్షించినా ఏపీఐఐసీ డైరెక్టర్ తో నిలిచిపోవడం ఆయన క్రమశిక్షణకు ఉదాహరణగా చెప్పుకుంటారు.

**కంఠంలో ప్రాణమున్నంత వరకు తెలుగుదేశం పార్టీతోనే**

తనకు తెలివి వచ్చినప్పుడు నుంచే.. తనకు తెలిసిన ఒకే ఒక్క పార్టీ తెలుగుదేశం పార్టీ... పేదలకు బడుగు బలహీనలకు మంచి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ.. అలాంటి పార్టీలో తను మొదటి అడుగు వేశానని 40ఏళ్ల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మా దేవుడు నారా చంద్రబాబు నాయుడు, మా యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ నాయుడు ఆశీస్సులతో ఇంతవరకు వచ్చానని ప్రేమ్ కుమార్ చెప్పారు. తను మొదటి అడుగు తెలుగుదేశం పార్టీలో వేశానని తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీతోనే ఉంటానని చెప్పుకున్నారు.

**ఇదే మా ఆహ్వానం...** ఈనెల 26 ఉదయం 10 గంటలకు మంగళగిరిలోని ఏపీఐఐసి కార్యాలయంలో తాను డైరెక్టర్‌గా బాధ్యతలు చేపడుతున్నానని ప్రతి ఒక్కరు హాజరై తనను ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా చెప్పలేకపోయినందుకు చింతిస్తున్నానని అన్యదా భావించక ఇదేనా ఆహ్వానంగా భావించి... కుప్పం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు , అభిమానులు హాజరై తనను ఆశీర్వదించాలని కోరారు. అదే విధంగా డిసెంబర్ 7న మల్లానూరు గ్రామంలో జరిగే ఆత్మీయ సమావేశానికి అందరూ రావాలని చేతులు జోడించి ప్రార్థించారు. అదే విధంగా తనకు ఈ పదవి రావడానికి కారణమైన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, నాయకులకు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బీసీల రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు



బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు ద్వారా ఏ, బి, సి, డిలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజా గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి బీసీ సంఘం నాయకులతో వినితి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 33% చట్టసభలలో, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని, అందుకు ముందు రిజర్వేషన్లు అమలుకు జనగణన కులగణన జలపాలని డిమాండ్ చేశారు. కులగణన న్యాయస్థానాలు కోరిన విధంగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపోరికల్ డేటా సేకరించేలా సమగ్రంగా జరిపించాలన్నారు. కేంద్రం రాష్ట్రంలో కూటమి డబ్బులు ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న తరుణంలో పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ 9లో జనాభా దామాషా మేరకు పెంచిన బిసి రిజర్వేషన్లను చేర్చి, సంపూర్ణ చట్టబద్ధతతో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి లోకనాదం, జిల్లా ప్రధానకార్యదర్శి సోమశేఖర్, ఆచారి ఉపాధ్యక్షులు మధు మార్గచారి, నాగేంద్ర, విద్యార్థి నాయకులు వాసుకుమార్ గౌడ్, తిరుమలేష్, మహేష్, భరత్, మునిశేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారులపై సకాలంలో పరిష్కారం చూపాలి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్,



గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్‌వి ఒపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అధికులకు పరిష్కారం చూపాలన్నారు. ట్రైనీకలెక్టర్ సందీప్ రఘువాన్షీ, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

# వర్సిటీ వీసీలకు విల్సన్ దిశా నిర్దేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని యూనివర్సిటీలను ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి విల్సన్ సోమవారం సందర్శించారు. ఈ మేరకు యూనివర్సిటీల వీసీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించి దిశా నిర్దేశం చేశారు. మహిళా యూనివర్సిటీ ప్రొఫెసర్ విసి ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజినిలను



ఆయన కలిశారు. వర్సిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అనంతరం ఎస్వీయూ రెక్టర్ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడును కలిసి యునివర్సిటీ సమస్యలపై చర్చించారు. వర్సిటీలో నియామకాలు ఎందుకు ఆలస్యమవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



అనంతరం జాతీయ సంస్కృత యూనివర్సిటీని సందర్శించి రిజిస్ట్రార్ కడియం వెంకటనారాయణ, డీన్ రజనీకాంత్ శుక్లాతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

# సేవ,రాజకీయ రంగాలలో నిత్యకృషీవలుడు ఆర్కాట్

**అటు లయన్స్ క్లబ్.. ఇటు వాకర్స్‌క్లబ్.. నేడు 50వ వసంతంలోకి**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అంటే ఒక వ్యక్తి పేరే కాదు..మానవత్వానికి నిలువెత్తు రూపం, సేవ, రాజకీయ రంగాలలో నిత్య కృషీవలుడు ఆర్కాట్. ఆయన పేరు తెలియని వారు రాయలసీమ జిల్లాలలోనే లేరు అనేది అతిశయోక్తి కాదు. కారణం 1997 నుంచి వాకర్స్ అసోసియేషన్ ద్వారా తన సేవాప్రస్థానాన్ని ప్రారంభించి తిరుపతి నగరంలో ఎన్నో వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి వాకర్స్కు ప్రముఖ డాక్టర్ల చేత ఆరోగ్య అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తూ అలాగే అనాధ ఆశ్రమాలకు స్వచ్ఛంద సేవా సంస్థలకు తన సేవలను అందిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్నారు అర్కాట్ కృష్ణ ప్రసాద్. 1997లో ఒక సాధారణ వాకర్స్ సభ్యుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి,అంచలంచలుగా ఎదుగుతూ తాను అధ్యక్షుడిగా ఉంటూ ఎన్నోవాకర్స్ అసోసియేషన్లను తిరుపతిలోనే కాక రాయలసీమ నాలుగు ఉమ్మడి జిల్లాలలో ఏర్పాటు చేయించి వాటి ద్వారా వాకర్స్కు సేవలు అందించే భాగ్యాన్ని కలిగించారు. ప్రతి వాకర్స్ సంఘాలకు ఆరోగ్య అవగాహన సదస్సులు, రక్తదాన





శిబిరాలను ఏర్పాటు చేసేవారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంతోమంది పేద విద్యార్థులకు తన సొంత నిధులతో స్కాలర్షిప్లను అందజేసి, ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం వంట పాత్రలు, సామాగ్రిని, విద్యార్థులకు పుస్తకాలు బ్యాగ్స్ పెన్స్ తదితర విద్యాసామాగ్రిని ప్రతి సంవత్సరంఅందజేస్తున్న దార్శనికుడు ఆర్కాట్. 2020వ సంవత్సరంలో ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా సమయంలో ఎవరు బయటికి రావాలంటే భయపడేవారు. అలాంటి సమయంలో కూడా తాను ధైర్యంగా ముందుకు వచ్చి సొంత డబ్బులతో లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రతిరోజు పేదలకు, వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చిన త్యాగధనుడు ఆర్కాట్. దీనికి గాను 2022లో ఆసియా వేదిక్ యూనివర్సిటీ, 2023లో హ్యూమన్ డెవలప్మెంట్ రీసెర్చ్‌యూనివర్సిటీనుంచి మాజీముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చేతుల మీదుగా డాక్టరేట్ పొందారు. 2020లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా కరోనా వారియర్ అవార్డును అప్పటి స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ చేతుల మీదుగా అవార్డును పొందారు. 2024లో జరిగిన ఎన్నికల్లో జనసేనపార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపుకు తనవంతు సహకారం అందించారు. భవిష్యత్తులో ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించి మంచి నామినేటెడ్ పోస్టును ఇవ్వాలని కోరుకుందాం. నేడు 50వ వసంతంలోకి అడుగెడుతున్న ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# వైభవంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి రథోత్సవం

– భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం.రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగా రించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభి స్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవోవి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులుబాబు స్వామి శ్రీనివాసా చార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు ఎనిమిది ఫిర్యాదులు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు అర్బన్, రూరల్ తాసిల్దార్ కార్యాలయాలలో నిర్వహిం చిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 8 ఫిర్యాదులు అందాయని, అర్బన్ తాసిల్దార్ కులశేఖర్, రూరల్ తాసిల్దార్ జయ ప్రకాష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేకమైన దృష్టిని సారించి సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు.

## 'రైతన్నా - మీ కోసం' లో పి.ఎస్.మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కంగుంది పంచా యతీ, రాములగుట్ట గ్రామంలో 'రైతన్నా - మీకోసం' కార్య క్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి. ఎస్.మునిరత్నం పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రతి రైతు ఇంటిని సంద ర్శిస్తూ, ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని రైతులకు స్వయంగా ఆయన అందజేశారు.రైతుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ శాఖ పథకాల గురించి వివరంగా తెలియజేశారు. ప్రదేశిక రైతుల సమస్యలు, వారి అవసరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై ప్రత్యక్షంగా తెలుసు కున్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించడంతో పాటు, ప్రతి రైతుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఆయన ధైర్యం కల్పించారు.

## కొండమల్లీశ్వర స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామినిసోమవారం ప్రత్యేకంగా అలం కరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తిరుమల ఘాట్ రోడ్డులో కారు బోల్తా



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల కొండపై నుంచి తిరుపతికి వస్తున్న ఓ కారు బ్రేకులు ఫెయిల్ కావడంతో మొదటి ఘాట్ రోడ్డులో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొని బోల్తా పడింది. సోమవారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు స్వల్పంగా గాయపడ్డారు.ప్రమాదానికి గురైన వాహనానికి ముందు వెనుక వాహనాలు లేకపోవడంతో ఘోర ప్రమాదం తప్పిందని స్థానికులు వివరించారు. కారును అధికారులు తిరుపతికి తరలించారు.

## మూడుకుటుంబాలకు ఆర్థిక చేయూత



వాకాడు, మేజర్ న్యూస్: వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామా లయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తన్నమాల రామిరెడ్డి,దేవిరెడ్డి వసంత కుమార్ రెడ్డి,చిట్టమూరు రుక్మినమ్మల కుటుంబ సభ్యులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి,హైమావతమ్మ ల ఆర్థిక సౌజన్యంతో నెల్లూరు జిల్లాకు చెందిన వరలక్ష్మి,శ్రీనివాసాచార్యులు,భార్గవ శేష సాయి కుటుంబాలకు సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ దాతల దాతృత్వంతో ఆర్థిక సహాయాన్ని,ఫలసరుకులు,కూరగాయలను అందించామని మునుముందు దాతల దాతృత్వంతో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నామన్నారు.దాతలకు ధన్యవాదములు తెలియజేశారు.

# రచనలు విద్యార్థులకు ఉపయోగపడాలి : కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పుస్తక రచనలు విద్యార్థులకు ఉపయోగపడేలా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం పదవ తరగతి సాంఘిక శాస్త్రంలో విద్యార్థులకు ఉపయోగపడేలా వి.కోట జడ్పీ ఉన్నత బాలుర పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ కేఎస్ కన్నన్ రచించిన కాంప్రహెన్సివ్ స్టడీ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రైన్ ని కలెక్టర్ నరేంద్ర పడాల్, డిఆర్ఓ కే మోహన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భౌగోళిక చరిత్ర రాజనీతి అర్థశాస్త్రం సమ్మిళితమై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ట్రైనింగ్ నిబంధనలు అనుసరించి చేసిన రచన హయ్యర్ ఎడ్యుకేషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే ఇండియన్ స్టాండర్డ్ బుక్ నెంబర్ తో ఆమోదం పొందడాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ రచన, పదవ తరగతి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి పుస్తకాలను మరిన్ని రచించాలని టీచర్ కన్నన్ కు సూచించారు. ఈ పుస్తకాలను పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడాన్ని కలెక్టర్ ప్రశంసించారు. కాగా విశాఖపట్నం, భీముని పట్నం, ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రచురితమైందని టీచర్ కన్నన్ తెలిపారు.

# 'డయల్ యువర్ ఎస్పిడిసిఎల్ సిఎండి'కి 65 వినతులు : సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 65 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది.ప్రతి సోమవారం నిర్వ హించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూ



రు, నెల్లూరు, కడప,అన్నమయ్య,కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు.వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు,విద్యుత్ లైన్ మార్పు,కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు,లో-ఓల్టేజ్ సమస్య,ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు,ఇనువ విద్యుత్ స్తంభాల మార్పు,విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి.ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేట్ సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 65 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను తెలిపారని, వాటిలో కర్నూలు సర్కిల్ నుంచి 17, తిరుపతి నుంచి 12,నెల్లూరు నుంచి 9, అనంతపురం నుంచి 7,కడప నుంచి 5, అన్నమయ్య నుంచి 5, నంద్యాల నుంచి 5,చిత్తూరు నుంచి 3. శ్రీసత్యసాయి సర్కిల్ నుంచి 2 వినతులు వున్నాయని వివరించారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి,వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ఐటి) పి.అయూబ్ ఖాన్,డైరెక్టర్ (టెక్ని కల్, హెచ్ఆర్డి) గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఎసి) రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జానకిరామ్, రమణా దేవి, శోభావా లెంటీనా, ఆదిశేషయ్య, మురళీకుమార్, ఉమాపతి,పి.సురేంద్ర నాయు డు, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, రామచంద్ర రావు,చక్రపాణి,సురేంద్ర రావు, భాస్కర్ రెడ్డి.,విజయన్,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో 2025-26 ఏడాది మార్చి 16వ తేదీన జరగనున్న పదవ తరగతి పరీక్షల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది పరీక్షలకు సంబంధించి సమస్యలు, సందేహాలు, తప్పుల సవరణ కోసం విద్యార్థులు, తల్లిదండ్రుల సౌకర్యార్థం నలుగురు నిపుణులతో కూడిన బృందాన్ని నియమించడం జరగిందని తెలియజేశారు. సందేహాల నివృత్తి కోసం పి. గురుస్వామిరెడ్డి 9440311629, పి రాఘవేంద్రరావు 7989250005, పి.శిరీష్ కుమార్ 9652886699, ఐ.దాము 9182321491 నంబర్లలో సంప్రదించాలని కోరారు. వీటి ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు పది తరగతి పరీక్షలకు సంబంధించిన సందేహాలపై వెంటనే పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ ను జాగ్రత్తగా పరిశీలించి ఎటువంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా విద్యార్థుల వివరాలను పాఠశాలల యూ డైస్ రికార్డులతో సరిపోల్చుకుని పరీక్ష ఫీజు చెల్లింపు పూర్తి చేసి సబ్మిషన్ ప్రక్రియను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

## మునీర్ అహ్మద్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, మేజర్ న్యూస్:** వరల్డ్ కేటిల్ బెల్ ఛాంపియన్ షిప్ అథ్లెటిక్స్ లో సిల్వర్ సాధించిన మునీర్ అహ్మద్ షేక్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అభినందించారు. సోమవారం మధ్యాహ్నం అహ్మద్ షేక్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ను కలిసి తాను ఇటీవల చైనాలో జరిగిన వరల్డ్ కేటిల్ బెల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో దేశం తరుపున సిల్వర్ మెడల్ సాధించినట్లు వివరించారు. కాగా తాను స్టేట్ ఛాంపియన్ షిప్ ను 10 సార్లు, ఎనిమిది సార్లు కేటిల్ బెల్ నేషనల్ ఛాంపియన్ గా నిలిచినట్లు ఎమ్మెల్యేకి తెలిపారు. క్రీడా రంగంలో అహ్మద్ షేక్ ప్రతిభ యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కేఎంకే లోకేష్, గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు జే.రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 8 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ లు కమిషనర్ ను కోరారు. రెడ్డి అండ్ రెడ్డి కాలనీ లోని పెరుమాళ్ హాస్పిటల్ వద్ద చెత్త ఎక్కువగా ఉంది తొలగించాలని, నారాయణపురం విద్యుత్ స్థంబాలు మార్చాలని, భూగర్భ డ్రైనేజ్ లీకేజీ లను అరికట్టాలని, మారుతి నగర్ లో ఆక్రమణ నిర్మాణలు అరికట్టాలని, తిమ్మినాయుడు పాలెం లోని రెండు ఎకరాల స్థలంలో అక్రమ నిర్మాణాలకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, కోరారని తెలిపారు. ఆయా సమస్యలను అధికారులకు పంపామని త్వరగా పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## చందనకి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని ఎం.మావులేటి చందనకి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.సుజాత ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మార్గదర్శకత్వంతో "అసెస్‌మెంట్ ఆఫ్ ఆటోఇమ్యూన్ రిస్క్ అసోసియేటెడ్ విత్ పాలీసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ థెరపీ" అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు.

## రైతన్నా మీకోసం వారోత్సవాలు



**యాదమరి, మేజర్‌న్యూస్:** వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆద్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని 12 కమ్మపల్లి, 184 గొల్లపల్లి, కీనాటం పల్లి గ్రామాలలో సంబంధిత అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని రైతులకు వివరించారు. పలువురు రైతులు మొబైల్ ఫోన్లలో ఫార్మర్ యాప్ ను ఇన్స్టాల్ చేసి వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని డిజిటల్ రూపంలో పొందే విధానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరేంద్ర, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు అమర్నాథ్ నాయుడు, సింగిల్ విండో ఛైర్మన్ చిత్రా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని సురేంద్ర నగరం డిఎం పురం గ్రామపంచాయతీలలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ సూచనల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్ రాయలు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజా, వెంకట ముని శ్రీనివాసులు నాయుడు,బాబు,రమేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## విద్యార్థులకు రక్త పరీక్షలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండల డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి లావణ్య కుమారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ హిమో గ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రక్త గ్రూపులను తెలుసుకోవడం ముఖ్యమని విద్యార్థులకు తెలియ జేశారు. రక్తమార్పిడి సందర్భంగా రక్త గ్రూపు కు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కళాశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు జరిపి వారికి ఎంత శాతం రక్తం ఉందో తెలియ జేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎం ఎల్ హెచ్పి సుమాసాగరి, ఆశా వర్కర్ గీత ఆర్ ఆర్సి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫెక్టివ్ హెల్పింగ్ స్కిల్స్ అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోని సోషల్ వర్క్, క్లినికల్ సైకాలజీ విభాగల ఆధ్వర్యంలో పీఎం-ఉష సాఫ్ట్ కాంపోనెంట్ 34 సహకారంతో బిల్డింగ్ ఎఫెక్టివ్ హెల్పింగ్ స్కిల్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా భవిష్యత్ ప్రాక్టీషనర్ల కోసం అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఆర్.కె టెక్నాలజీస్ నుండి ట్రైనర్ రమ్య రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని సోషల్ వర్క్, క్లినికల్ సైకాలజీ విభాగాలకు చెందిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియలో అవసరమైన ప్రాథమిక అభివృద్ధి నైపుణ్యాలపై ఆమె సమగ్ర శిక్షణ అందించారు. ఇందులో ప్రత్యేకంగా ఎంపథీ, ఆక్టివ్ లిసనింగ్, అబ్జర్వేషన్ స్కిల్స్, అలాగే ఇతర ప్రొఫెషనల్ డెవలప్మెంట్‌కు అవసరమైన నైపుణ్యాలను వివిధ యాక్టివిటీస్, గ్రూప్ ఎక్సర్సైజులు, రోల్ ప్లేస్ ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మకంగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్ కె.అనురాధ, క్లినికల్ సైకాలజీ విభాగం ప్రొఫెసర్ ఎన్.రజిని, ప్రొఫెసర్ లలితకుమారి, డాక్టర్ మల్లీశ్వమ్మ, డాక్టర్ వజీహా భాను, ప్రాజెక్ట్ అసిస్టెంట్లు, స్కాలర్లు, డాక్టర్ గాయత్రి, డాక్టర్ లత, మిస్ ఫైజా పాల్గొన్నారు.

## మాదకద్రవ్య నిషేధిత సమాజమే లక్ష్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మాదకద్రవ్య నిషేధిత సమాజమే లక్ష్యంగా కృషి చేయాలని ఎస్వి డైరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డిన్ డాక్టర్ గంగరాజు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కళాశాల ఆడిటోరియంలో సోమవారం ప్రతిష్టత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుయా హాస్పిటల్ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ సైకాలజిస్ట్ డాక్టర్ జి మురళి ప్రధాన వక్తగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల సేవిస్తే కలిగే పర్యావసానాల పై ఆయన అవగాహన కల్పించారు. కావున విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి రాష్ట్రాన్ని దేశాన్ని మాదకద్రవ్య నిషేధిత రహితంగా మార్చాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 42 మంది విద్యార్థులు, డైరీ టెక్నాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడికి రూ.20 లక్షలు విలువ చేసే 105 వినికిడి యంత్రాలు విరాళం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** తిరుపతికి చెందిన ఎన్.విరాట్ రూ.20 లక్షలు విలువ చేసే 105 వినికిడి యంత్రాలను సోమవారం టిటిడికి బహుకరించారు. ఈమేరకు వినికిడి యంత్రాలను టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కు అందజేశారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పూర్తి చేసుకుని బయటకు వెళ్లే పిల్లలకు ఈ వినికిడి యంత్రాలను అందజేస్తారు. శిక్షణ పూర్తి అయ్యాక ఈ యంత్రాల ద్వారా వినికిడి లోపం లేకుండా ఉండేందుకు ఉపయోగపడతాయి.

## ఘనంగా ఐక్యతా యాత్ర

### – వల్లభ్‌భాయ్ పటేల్ చూపిన మార్గంలో యువత నడవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్






**కుప్పం, మేజర్‌న్యూస్:** 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కుప్పం పట్టణంలో 'యూనిటీ మార్చ్ (ఐక్యతా యాత్ర)' పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు."ఏక్ భారత్ %–% ఆత్మనిర్భర్ భారత్" భావజాలాన్ని ప్రజలకు చేరువ చేయడానికి కుప్పం పట్టణంలో సోమవారం ప్రత్యేకంగా యూనిటీ మార్చ్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వం విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం,కడ పి డి వికాస్ మరమ్మత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు లు పాల్గొన్నారు.కుప్పం రైల్వే స్టేషన్ నుంచి టౌన్ బ్యాంకు వరకు సాగిన ఈ యూనిటీ మార్చ్ స్థానిక ప్రజలను ఆకర్షించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వల్లభ్‌భాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతకు ముందుకు వెళుతూ, దేశ ఐక్యతకు పాటుపడాలని అన్నారు.'ఏక్ భారత్.. అత్మనిర్భర్ భారత్' నినాదం దేశ పౌరులందరినీ ఏకతాటిపైకి తెస్తుందన్నారు. యువతలో ఐక్యత, దేశభక్తి భావన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలన్నారు.దేశ ఐక్యత కోసం ప్రతిక్షణం పరితపించిన మహనీయుడు వల్లభాయి పటేల్ అని కొనియాడారు.దేశ ఐక్యత, సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి ఆలోచనల ప్రాముఖ్యత, యువత దేశ నిర్మాణంలో తీసుకోవాల్సిన బాధ్యతలను వారు వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సమాజ సేవ, దేశభక్తి వంటి విలువలను జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,కడ అడ్వైజర్ రాజకుమార్,బిజెపి ఇన్చార్,రెస్కో చైర్మన్ తులసీనాథ్, జనసేన పార్టీ ఇంచార్జ్, కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయం బోర్డు సభ్యులు నరేష్, లయన్స్ క్లబ్ మహేష్, సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ మహేంద్ర, కడ మెంబర్ రామచంద్రన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే టీడీపీ లక్ష్యం

### – టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రూరల్ మండల పరిధిలోని పాలూరు గ్రామ పంచాయతీ పాలూరు గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం గురించి రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల గురించి అగ్రిటెక్ మరియు ఫుట్ ప్రాసింగ్.. ప్రభుత్వము నుంచి రైతులకు మద్దతు ధర, పాడి పరిశ్రమల అండగా పశుగ్రాసాల పెంపకం, పశువుల దాన పంపిణీ గురించి గుడ్ల ఉత్పత్తి పౌల్ట్రీ ఫార్మ్ గురించి. కోళ్ల పెంపకం మరియు బ్రాయిలర్ కోళ్ల గురించి. పెట్టుబడి పరిశ్రమల సంపద సృష్టి గురించి. సంక్షోభం నుంచి సంక్షేమ దిశగా సూపర్ సెక్స్ హామీ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 17 నెలల కాలంలో సూపర్ సిక్స్...సూపర్ హిట్ అయిందని చెప్పారు. అలాగే తల్లికి వందనం, శ్రీ శక్తి ఉచిత బస్సు. దీపం టు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ, 20 లక్షల ఉద్యోగాల గురించి, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మన్నలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనుమంతు నాయుడు, గోవిందరాజులు, శ్రీనివాసులు పట్టాభి. పుష్ప, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్, పకృతి సేద్యం సిబ్బంది, వెటర్నరీ, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి, గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం :

### – ఎంపీ, ఏఐసీసీ పరిశీలకురాలు ఆర్ సుధా రామకృష్ణన్



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా కృషి జరుగుతోందని అందులో భాగంగానే సంస్థాగత నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఏఐసీసీ పరిశీలకురాలు ఎంపీ, ఆర్. సుధా రామకృష్ణన్ చెప్పారు. సోమవారం తిరుపతిలో తిరుపతి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలతో సమావేశ మయ్యారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా ఆసక్తి కలవారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురువం బాబు, తిరుపతి నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు, మాజీ అధ్యక్షులు యార్లపల్లి గోపి, పంట శ్రీనివాసులు రెడ్డి దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఏఐసిసి చర్యలు చేపట్టిందని చెప్పారు. ఇందులో భాగంగానే క్రమశిక్షణ, నిబద్ధత, కష్టపడి పనిచేసే మనస్తత్వం, బలమైన నాయకత్వం ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు మధన్మోహన్(గుంటూరు), టిక్కి రాయల్ (చిత్తూరు), మాజీ ఎంపీ చింతామోహన్, పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, తిరుపతి జిల్లా అలాగే నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన, మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో గడపగడపకు రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహకాలు అదేవిధంగా రైతుల అవసరాలను గుర్తించి ఆన్లైన్లో నమోదు కార్యక్రమం స్వయంగా పి.కొత్తూరు గ్రామంలో రైతులు యొక్క ఇంటివద్దే రైతు సేవ కేంద్ర సిబ్బంది పనితీరును పరిశీలించి,ఈ కార్యక్రమం ఉపయోగాలను ప్రభుత్వం అందించిన కరపత్రాలను సీఎం చంద్రబాబు నాయుడు సందేశాలను ముఖ్యంగా 90 శాతం రాయితీతో డ్రిప్పు,నీటి భద్రత,ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, మామిడి రైతులకు చేయూత అందరినీ హంద్రీనీవా జలాలు రైతులకు చేరవేశారని స్టేట్ వేరు హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్ తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా రైతు సంక్షేమం కోసం మార్కెటింగ్ సదుపాయాలు ఫుడ్ ప్రాసెసింగ్ పంట మద్దతు ధరలు ఉద్యాన పంటల పలు రకాల పంటల సాగుకు ప్రోత్సాహకాలు అందజేస్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.యస్ చైర్మన్ నారాయణస్వామి,తెదేపా సీనియర్ నాయకుడు సుబ్బన్న, యూనిటీ ఇన్చార్జిలు రాము, శబరీష్,ధీరజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయప్ప రైతులు కుటుంబాలు పాల్గొన్నారు, వ్యవసాయ అధికారి,సిరి కల్చర్ అధికారి,ఆర్.యస్. కె సిబ్బంది, పశు వైద్య సిబ్బంది పాల్గొని రైతు వివరాలను అవసరాలను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేశారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలి : డిఎస్పీ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ,పరిష్కార కార్యక్రమాన్ని చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి. సాయినాథ్ సోమవారం జిల్లా ఏఆర్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా డి.ఎస్పీ ఎదుట ఉంచగా, మొత్తం 32 ఫిర్యాదులను ఈ సందర్భంగా స్వీకరించారు.ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలని, ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించి వేగంగా చర్యలు తీసుకోవాలని డి.ఎస్పీ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదు దారుల సమక్షంలోనే వీడియో కాన్ఫరెన్స్, సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖాధికారులను సంప్రదించి వెంటనే సూచనలు అందించారు.ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్ణయించిన గడువులోగా పరిష్కారం అందించాల్సిందిగా ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వాటి పరిష్కారం కోసం చిత్తూరు పోలీసులు కట్టుబడి ఉన్నట్లు డి.ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పోలీసు వ్యవస్థ పనిచేయడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి రథోత్సవం

## భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాల పట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈఓ వి.వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురలీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈఓ హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబుస్వామి శ్రీనివాసాచార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.









## పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో కళాబృందాలు ప్రదర్శనలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి అశ్వ వాహన సేవ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాలు తిరుచానూరు మాడ వీధులను రసరమ్యంగా అలరించాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 17 భజన బృందాలు, దాదాపు 300 మంది కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో భక్తులకు మరింత ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించారు. ఇందులో భాగంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నవదుర్గల వేషధారణ – ప్రసన్న రెడ్డి బృందం, హైదరాబాద్, భరతనాట్యం – బి. పప్పి బృందం, తిరుపతి, దీప లక్ష్మి – ఏం.లక్ష్మి బృందం, తిరుపతి, **కృష్ణ లీలలు:** కె. శ్రీదేవి బృందం,వైజాగ్5. కోలాటం: నాగమణి బృందం, శ్రీకాకుళం, **కోలాటం:** సిహెచ్ రజిని బృందం విశాఖపట్నం.

**అన్నమాచార్య ప్రాజెక్టు భజన బృందాలు...** కడప డ్రమ్స్–బాబు, బృందం, కడప, కూచిపూడి – జ్యోత్స్న, బృందం, ధర్మవరం, కోలాటం – శ్రీరాంబాబు బృందం, తిరుపతి, సుగ్గి హాలక్కి కునీత – తిరుమురుగన్, బృందం.

**ఎస్వీ సంగీత నృత్య కళాశాల భజన బృందాలు...**

అశ్వరూదనం– ఉషారాణి బృందం, భరత నాట్యం–ఏ.బాలాజీ బృందం, మోహిని అట్టం– బిజినాబృందం, దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన బృందాలు, దశవాని నృత్యం వైభవం–ఎస్.వటి బృందం, బెంగుళూరు, అశ్వ రూదయ్య నమః – ఇందు బృందం, బెంగుళూరు, నెమలి నృత్యం–జానకి బృందం, హైదరాబాద్, కోలాటం – లక్ష్మి రెడ్డి బృందం, హైదరాబాద్.




# అశ్వవాహనంపై కల్కి అలంకారంలో పద్మావతి అమ్మవారు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రాత్రి అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో అమ్మవారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవను దర్శించిన భక్తులకు కలిదోషాలను తొలగిపోతాయని విశ్వాసం. వాహనసేవలలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, టి.జానకి దేవి, నరేష్ కుమార్, ఎం. శాంతారామ్, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

















## వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు మండలం సంతదాసు పల్లి గ్రామానికి చెందిన ఇనుకుర్తి రమణయ్య నాయుడు సతీమణి రమణమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా అనాధ శరణాలయంలో అన్నదానం నిర్వహించారు. కుటుంబ సభ్యులు ఇనుకుర్తి శ్రీనివాసులు నాయుడు శ్రీలక్ష్మి సహాయ సహకారాలతో మంగళవారం సాయిరాం వృద్ధాశ్రమం నందు, వృద్ధులకు భోజనం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పేపళ్ల అమరయ్య నాయుడు, పచ్చవ నరసింహా నాయుడు, సరుపూరు వెంకటేశ్వర్లు నాయుడు, కేఆర్ఎం ,(వెంకటసుబ్బయ్య )తూపిలి యస్వంత్, డిష్ నాగరాజు, గోకుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశి వేశ్వర స్వామిలి ఆలయంలో కార్తీక్ నెల రెండవ సోమవారం స్వామివారికి అభిషేక పూజలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైభవంగా జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి పూజలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం అభిషేక ఉభయ దాతలు మేలపూడి మలర్ తులసి రెడ్డి, రాజ్ కుమార్, కార్తీక్, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సుద్దగుంట వాస్తవ్యులు కీర్తిశేషులు నాగమ్మ పెద్ద వెంకటస్వామి, జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నాగయ్య , గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణ స్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఉప కోశాధికారి ప్రసాద్ యాదవ్, సుబ్బరాయల్ యాదవ్, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, మునస్వామి, పూజారులు రవి స్వామి, రవిచంద్రన్, సుమన్ తదితరులుపాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఎస్వీడబ్ల్యూ విద్యార్థి ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సత్యసాయి బాబా శత జయింతి ఉత్సవాలల్లో భాగంగా సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలల్లో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ చూపి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ప్రతిభ చూపిన బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న లహరిని అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలల్లో విద్యార్థులను అన్ని రంగాలల్లో ప్రొత్సహిస్తున్నామని, రాష్ట్ర స్థాయిలో ఎస్వీడబ్ల్యూ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ చూపడం కళాశాలకు గర్వకారణమన్నారు. భగవద్గీత 700 శ్లోకాలను కంఠస్థం పట్టిన విద్యార్థిని లహరి భగవద్గీత పోటీల్లో కూడా ప్రతిసారి బహుమతిని సాధిస్తోందని తెలుగు విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి కొనియాడారు.

## సృజనాత్మక శక్తిని పెంపొందించడమే హాకాథాన్ లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులలో నూతన ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించి వారిలో దాగిన సృజనాత్మకత శక్తిని పెంపొందించడమే హాకథాన్ ముఖ్య ఉద్దేశమని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ సంస్థల ఆవిష్కరణ మండలి ఐఐసీ ఆధ్వర్యంలో మహిళా బయోటెక్ ఇన్క్యుబేషన్ ఫెసిలిటీలో "బ్రైట్ మైండ్స్ సొసైటల్ ఛాలెంజ్ పిచ్ హాకాథాన్ ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆచార్య విద్యావతి, ఆచార్య రజిత, డా. సూర్యకుమార్, డా.బిందు, అమల పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 10 బృందాలు తమ వినూత్న ఆలోచనలు, ప్రోటోటైప్ నమూనాలను ప్రదర్శించారు. ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, వెస్ట్ టు వెల్త్, ఏఐ ఆధారిత సాంకేతిక పరిష్కారాలు, బయోటెక్ మోడల్స్ వంటి అంశాలవిద్యార్థులును నిపుణులు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, కంప్యూటర్ సైన్స్, వంటి వివిధ విభాగాలకు చెందిన పీహెచ్డీ, ఫార్మసీ, ఎంబిఏ,ఇంజనీరింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, రాష్ట్రస్థాయి బెస్ట్ బ్రాంచ్ పేర్ఫోమాన్స్ అవార్డును అందుకున్న యుగంధర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** డాక్టర్ యుగంధర్: చిన్న పల్లెలో మొదలైన ప్రయాణం రాష్ట్రస్థాయి గౌరవాలకు చేరుకున్న డాక్టర్. యుగంధర్ పలమనేరుకు గర్వకారణంగా నిలుస్తూ, తన సేవా పథాన్ని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరు కున్న వ్యక్తి డాక్టర్ యుగంధర్. ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ 67వ వార్షిక రాష్ట్ర మహాసభలో వరుసగా రెండో ఏడాది "బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు" తో పాటు "బెస్ట్ బ్రాంచ్ పెర్ఫార్మెన్స్ అవార్డు" అందుకోవడం ఆయన సేవల గొప్పతనాన్ని చాటిచెప్పింది. విజయయాత్రకు మొదటి అక్షరాలు గ్రామీణ ప్రాంతం నుంచే బైరెడ్డిపల్లి మండలం ఎర్రకదిరేపల్లి గ్రామానికి చెందిన గంగులమ్మ గంగయ్య దంపతులకు 5వ సంతానం అయిన యుగంధర్ విద్యాభ్యాసం సాదాసీదా ప్రభుత్వ పాఠశాల నుంచే మొదలైంది. తల్లితండ్రులు పేద వారు కావడంతో చిన్నతనం నుండి తన తల్లి,తండ్రి కష్టం చూసి తన గమ్యానికి గురి ఎక్కుపెట్టారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో6 నుండి 10వ తరగతి వరకు గురుకుల పాఠశాల, రామకుప్పంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలమనేరులో పూర్తి చేశారు. తన చిన్నతనంలో నాన్న చేసే సేవలు తనకు చెప్పిన "పది రూపాయలు వదులుకో, పది మందిని సంపాదించుకో" మాటను తన జీవిత సూచనగా భావించి, చిన్నతనం నుండి వారి నాన్నగారి సేవలు చూసి తాను కూడా వారి నడవడికలో పయనం మొదలుపెట్టారు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ఆయన చిన్ననాటి నుంచే "ఇతరుల కోసం ఏదో చేయాలి" అనే సేవాభావం గుండెల్లో నాటుకుపోయింది. రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద సేవా పనులు చిన్న వయసులోనే మొదలుపెట్టిన ఆయనను టీచర్లు "హార్ట్స్ ఆఫ్!" అంటూ ప్రశంసించేవారు.



### వైద్య రంగంలో అద్భుత ప్రస్థానం

ఆయన ప్రతిభ అక్కడే ఆగలేదు. ఎస్.వి. మెడికల్ కాలేజ్, తిరుపతి లో ఎం బి, బి ఎస్ పూర్తి చేసి 2009లో తన డాక్టర్ పదవిలోకి తొలి అడుగు పెట్టారు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పదవిని నిర్వహిస్తూనే సాయిరాం హాస్పిటల్ స్థాపించి తన సతీమణి డాక్టర్ జి.తరంగిని కూడా తన బాటలో ప్రజలకు అవసరమైన ఉచిత సేవలు చేసేలా ప్రోత్సహించారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ లో ఎం. ఎస్. ఈ ఎన్ టి పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు. వైద్య విద్యలోనే కాక, సేవా విలువల్లో కూడా ఆయన ఓ ప్రత్యేక వ్యక్తి. 2015 పలమనేరులో సేవా అధ్యాయానికి శ్రీకారం 2015లో పలమనేరులో వైద్య సేవలు ప్రారంభించి, వేలాది మంది పేషెంట్స్‌కు అందుబాటు ధరల్లో ఉచితంగా చికిత్స అందించారు. 2022లో ఆయన వ్యవస్థాపించిన ఐఎంఏ పలమనేరుకు, ఉచిత హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్,వృద్ధాశ్రమాల్లో ఉచిత అన్నదాన పథకాలు, ఉచిత వైద్య సేవలు, పేదలకు వైద్య సహాయం, రక్తదాన శిబిరాలు, గ్రామాల్లో హెల్త్ క్యాంపులు లాంటివి జోడించి మొదలుపెట్టారు. ఈ సేవలన్నింటినీ చూసి పలమనేరులోని వైద్య వర్గం ఆయనను పలమనేరు బ్రాంచ్ ఐఎంఏ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

### విద్యార్థులకు, వృద్ధులకు ఆశ్రయం

డాక్టర్ యుగంధర్ వ్యక్తిత్వంలో దయహృదయం, విద్యార్థుల పట్ల అపార ప్రేమ ఈ రెండు లక్షణాలు ప్రత్యేకం: పేద విద్యార్థులకు పుస్త కాలు కొనిపెట్టడం, ఫీజులు చెల్లించడం, వారి చదువు కోసం ఆర్థిక సహాయం అందించడం ఇవన్నీ ఆయనకు సహజం. అలాగే వృద్ధులకు మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్యం ఉచితంగా అందించడం ఆయన ప్రతిరోజూ చేసే సేవలు.రాష్ట్రస్థాయి డబుల్ గౌరవాలు పల మనేరుకు గర్వం 2024: ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ నుండి "బెస్ట్ ప్రెసి డెంట్ అవార్డు" 2025: వరుసగా రెండో సంవత్సరం "బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు" 2025: "బెస్ట్ బ్రాంచ్ పెర్ఫార్మెన్స్ అవార్డు" పలమనేరుకు మొదటిసారి వచ్చిన గౌరవం. ఈ అవార్డులు ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాదు.ఆయన సృష్టించిన పలమనేరులోని వైద్య సేవల పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం.చిన్న పల్లె నుండి రాష్ట్రస్థాయి గుర్తింపుల వరకు చిన్ననాటి సేవా భావం నుండి వేలాది జీవితాలలో ఆశ వెలిగించే వరకుడాక్టర్ఈ.యుగంధర్ యొక్క ప్రయాణం ప్రతి యువతకు, ప్రతి వైద్యుడికి ప్రేరణ. పలమనేరుకు ఆయన గర్వకారణం, ప్రజలకు ఆశ్రయం, సేవకు ప్రత్యక్ష రూపంగా నిలిచారు.





## నేడు రావులపాడుకు ఎమ్మెల్యే రాక

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల కొరకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన రైతన్న మీ కోసం కార్యక్రమం మండలంలోని రావులపాడు గ్రామం నందు ఏర్పాటు చేయడం జరుగు తుందని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ హాజరుతారని తెలిపారు.మండలంలోని కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రోసనూరు రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు జరిగిన రెజ్లింగ్ క్రీడా పోటిల్లో ఎంపికైన విద్యార్థులకు ప్రెసిడెంట్ ఎన్.సురేష్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ నెల 3 4 తేదీల్లో చిత్తూరు జిల్లాలోలోని టిటిడి కళ్యాణమండపం నందు రాష్ట్ర స్థాయిలో జరగనున్న రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటిల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొనడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్ కుమార్,ట్రెసరర్ అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.





## రైతు శ్రేయస్సు కోసమే రైతన్న మీకోసం కార్యక్రమం.

**ఓజిలి వ్యవసాయ శాఖ అధికారి వరప్రసాద్.**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రైతుల శ్రేయస్సు కోసమే రైతన్న మీకోసం సర్వే చేపట్టడం జరుగుతుందని ఓజీలి వ్యవసాయ శాఖ అధికారి వరప్రసాద్ పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని 10 రైతు సేవ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వరప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పున్నేపల్లి గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏవో వరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలయ్యే వివిధ పథకాలను క్షుణ్ణంగా వివరించారు. రైతులు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించి వ్యవసాయం చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయనక ఎరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలని, ఎరువులు పురుగుమందుల పై ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పరశురామేశ్వర స్వామి సేవలో విద్యార్థులు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో చిత్తూరు జిల్లా గంగవరం 9, 10 వతరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వారికి దేవస్థానం అధికారులు దర్శనం ఏర్పాటు చేశారు. గంగవరం 50మంది విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఎన్.ఛంగల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రాశస్త్యం గురించి అధికారులు వారికి వివరించారు.



## పరుశురామేశ్వరస్వామి సేవలో వెంకట్రామానాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం పరశరామేశ్వరస్వామిని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డుసభ్యులు వెంకటరమనాయుడు, రామలింగప్ప దర్శించుకున్నారు. వారికి దేవ స్థానం అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాటు చేశారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఏడి అగ్రికల్చర్ రమేష్ రెడ్డి, ఏఓ సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** 24 నుండి 29వ తేదీ వరకు పలమనేరు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖ అధికారులు ప్రజానాయకులతో కలసి రైతులఇంటి వద్దకు వెళ్లి నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందజేసిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏపీ ఏఐ ఎమ్మెస్ ఆఫ్ నందు రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. వెటర్నరీ ఏడి సుజాత, వ్యవసాయ అధికారి సంధ్య, వెటర్నరీ అధికారులు సాలేష్, ధనుంజయ, పట్టుపరిశ్రమ అధికారి ఫిరోజ్, ఉద్యానవనాధికారి మౌనిక, ఫిషరీస్ అధికారి పయని, మార్కెటింగ్ అధికారి బాపూజీ, వీరందరూ గ్రామాల్లోకి వెళ్లి ప్రతి రైతు ఇంటి వద్దకు కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం అందించే లాభాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, దేవా, జయ ప్రకాష్, వడ్డూరు సర్పంచ్ మును స్వామి, బాలాజీ నాయుడు, ఏఎంసి డైరెక్టర్ నదీమ్, ధనుంజయ రెడ్డి,పెద్దబ్బ, జగదీష్ నాయుడు, రామచంద్ర, వెంకట ముని రెడ్డి, గణేష్, రాజేష్, బాబు పాల్గొన్నారు.

## 3న దివ్యాంగులకు ఆటల పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3 తేదీ దివ్యాంగులకు జిల్లాస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ క్రీడా ప్రాధికారిక సంస్థ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా నాలుగు రకాల అథ్లెటిక్స్ పోటీలో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తారకరామా స్టేడియంలో పరాలో బాల బాలికలకు బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్ 100, 200 మీటర్లు, లాంగ్ జంప్, షార్ట్ పుట్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలో దివ్యాంగ సంక్షేమశాఖ పరాస్పోర్ట్స్ అసోసియేషన్ సమన్వయంతో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి పరా క్రీడ పోటీలలో పాల్గొనేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన దివ్యాంగ క్రీడాకారుల జాబితాను ఇవ్వాలని కోరారు. మరింత సమాచారం కొరకు వినోద్ 9966882029, ఇ.గోపిలను సంప్రదించాలన్నారు.

## ఏపీ పీజీ సెట్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో స్పాట్ అడ్మిషన్లు తక్షణం నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్వీయూలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పీజీ స్పాట్అడ్మిషన్లు నిర్వహించాలని సోమవారం పరిపాలనా భవనాన్ని విద్యార్థి సంఘాలు ముట్టడించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పీజీ సెట్ ద్వారా కేవలం 40శాతం సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయని ఇంకా 60శాతం సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి నిర్లక్ష్యంతోనే వర్సిటీలల్లో ప్రవేశాల తగ్గయాని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి విద్యార్థినీలు స్పాట్ అడ్మిషన్ల కోసం దాదాపు రెండు నెలలుగా వేచి చూస్తున్నా ఇప్పటివరకు ఏమాత్రం స్పందన లేదు కావున వెంటనే స్పాట్ అడ్మిషన్ ద్వారా ఖాళీగా ఉన్న 60 శాతం సీట్లను భర్తీ చేసి విద్యార్థులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం రిజిస్ట్రార్ భూపతినాయుడుకు వినతిపత్రం సమర్పించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, చిన్న పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడానికి రైతన్నా మీకోసం కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ సంక్షోభాలకు శాశ్వత పరిష్కారం చూపడానికి, లాభసాటిగా మార్చడానికి కూటమి ప్రభుత్వం ఈ నెల 24 నుంచి 29 వరకు "రైతన్నా.. మీ కోసం" అనే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం పథకం కాదు, రైతు జీవితంలో విప్లవం తెస్తుందని రైతులను సొంత కాళ్లపై నిలబెట్టి, గౌరవ వంతమైన అన్నదాతలుగా తయారు చేస్తుందని గౌనివారి శ్రీనివాసులు అన్నారు. 17 నెలల్లో సాధించిన అద్భుత అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తూ, రైతాంగాన్ని వ్యవసాయ నవశకంలోకి తీసుకు వెళ్లడానికి ఈ పంచసూత్రాలు ప్రవేశపెట్టబడ్డాయి అని, వైసీపీ ప్రభుత్వం మోసపూరిత పథకాలతో రైతులను వంచించి, బిచ్చగాళ్లుగా మార్చిందన్నారు. జగన్ హయాంలో ఆత్మహత్యలు పెరిగాయి, కానీ కూటమి పాలనలో అవి తగ్గాయి అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈనెల 24 నుంచి 29 వరకు రైతుల ఇళ్లకు వెళ్లి, పంచసూత్రాలపై ప్రకృతి సేద్యం వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక లాభాల గురించి రైతు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో శాశ్వత పరిష్కారం కోసం పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి విషయాలపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు,ఆర్థిక భరోసా అందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు దార్శనికతతో రైతన్న భవిష్యత్తును తీర్చిదిద్దు తోందన్నారు. రైతన్నా ధైర్యంగా అడుగు ముందుకు వేయి, లాభాల స్వర్ణయుగాన్ని నీవే సృష్టిస్తావు అంటూ రైతులను కలిసి కరపత్రాలను అందించారు.



## రైతులకు అన్ని విధాలా మేలు చేయడానికే రైతన్న మీకోసం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం రైతన్న మీకోసం ఐదుసూత్రాలు కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామ సచివాలయం పరిధిలో అధికారులు తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించిన ప్రకారం కూటమిప్రభుత్వం ఏవిధంగా రైతులకు ఐదు సూత్రాలు వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కాపుగున్నేరి పిఏసిఎస్ చైర్మన్ బతిరెడ్డి, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, మాజీ పార్టీ అధ్యక్షుడు కామేష్ యాదవ్. వ్యవసాయ అధికారులు రమేష్‌రెడ్డి, సురేంద్ర రెడ్డి, పార్టీ నాయకులు జగన్నాథం నాయుడు, రేవిళ్ళ రమేష్, జగదీష్ రెడ్డి, కృష్ణమ నాయుడు, రమేష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుదర్శన్ రెడ్డి, సతీశ్, నరసయ్య, శివ, కృష్ణమనాయుడు, మణి గంగయ్య, బాబు సురేష్, బీజేపీ నాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

## నియోజకవర్గ జనసేన కార్యాలయంను ప్రారంభం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బాలాజీ సినిమా థియేటర్ దగ్గర సోమవారం జనసేన నియోజకవర్గ కార్యాలయాన్ని నియోజకవర్గ ముఖ్య నేత కోలా సోమశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోలా సోమశేఖర్ పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ, పిటిసి. చిన్న రాయల్, జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్, జనసేన పట్టణ అధ్యక్షులునరేష్ రాయల్ మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధి ధ్యేయంగా జనసేన పార్టీ పనిచేస్తుందని నియోజకవర్గంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వారానికి ఒకసారి పార్టీ ఆదేశాల మేరకు జనవాని కార్యక్రమాన్ని నియోజకవర్గ ఆఫీసు నందు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రానున్న పంచాయతీ, స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికలలో కూటమి నాయకులతో కలిసి విజయ దంకా మోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సోమల మండల అధ్యక్షులు భూషన్ రాయల్, మండల ఉపాధ్యక్షులు సుబ్బు, టౌన్ వైస్‌ప్రెసిడెంట్ నందు, ఏఎంసీ డైరెక్టర్ కైవారం మురళి, నాయకులు రాయల్ కుమార్, దేశాధి వికాస్, చరణ్, శ్రీకాంత్ వినీత్, కళ్యాణ్, చాంద్ భాషా, బాల పాల్గొన్నారు.



# అర్హత గల విద్యార్థులందరికీ ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలి

### మనబడి మన భవిష్యత్తు ద్వారా భవనాలను పూర్తిచేయాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అర్హత గల విద్యార్థులందరికీ ట్రాన్స్



పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలని, మనబడి మన భవిష్యత్తు ద్వారా భవనాలను పూర్తిచేయాలని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు ఇస్తున్న నాణ్యమైన బియ్యాన్ని నేరుగా పాఠశాలలకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.మోహన్ కుమార్ సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.వెంకటరమణ యూటిఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మోడల్ ప్రాథమిక పాఠశాలలకు ఒక కిలోమీటర్ పైబడి దూరం, అలాగే ఉన్నత పాఠశాలలో మూడు కిలోమీటర్ల దూరం పైబడి ఉన్న ప్రాంతాల నుండి హాజరుగు విద్యార్థులలో 50 శాతం మందికి ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయలేదు. మనబడి మన భవిష్యత్తు రెండవ ఫేజ్ 2లో భాగంగా చాలా బడులలో భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి, వాటి నిర్మాణానికి వెంటనే నిధులు విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేయడం జరిగిందని, అలాగే మిగిలిన 50 శాతం స్కూల్ కాంపోజిట్ గ్రాంట్‌లను త్వరిత గతిన విడుదల చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.మోహన్ కుమార్‌కి మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాణ్యమైన బియ్యం ప్రస్తుతం క్లస్టర్ సెంటర్లలో దించుతున్నారని అక్కడినుండి పాఠశాలలకు తీసుకెళ్లడం చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. కావున నాణ్యమైన విషయాన్ని నేరుగా పాఠశాలలకు చేరవేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని లేదా గతంలో లాగా రేషన్ డీలర్లకు అందించలేదా గతంలో లాగా రేషన్ డీలర్లకు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోయు టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి.రమణ, జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్.మణిగండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి సుధాకర్ రెడ్డి, సహాధ్యక్షులు కే రెడ్డప్ప నాయుడు రెహానా బేగం, జిల్లా కార్యదర్శులు ఏకాంబరం, కే సరిత, కే గణేష్ కుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారి రథోత్సవం



## అశ్వవాహనంపై కల్కి అవతారం















# హిడ్మా ఎన్‌కౌంటర్ పై విచారణ చేయాలి..

## న్యాయవాది విజయ్ కిరణ్ విజ్ఞప్తి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** ఇటీవల జరిగిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్కౌంటర్ పై విచారణ చేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ కు తాజాగా తాను ఫిర్యాదు చేయడం జరిగిందని తిరుపతి జిల్లాకు చెందిన న్యాయవాది కె.విజయ్ కిరణ్ (కిరణ్ కుమార్) తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డైరీ నెంబర్ 26936/ఐఎన్/2025 గా నమోదైన ఈ ఫిర్యాదులో హెడ్మా ఎన్కౌంటర్ బూటకమని పలు మానవ హక్కుల సంస్థలు అనుమానం వ్యక్తం చేయడం, ఈ ఎన్ కౌంటర్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్ 52/2025(మారేడుమిల్లి పిఎస్) నందు పలు అనుమానాస్పదమైన అంశాలు ఉండటం అదే ప్రాంతంలో జరిగిన తరువాత ఎన్కౌంటర్కు సంబంధించిన ఎఫ్ఐఆర్ 53/2025 (మారేడుమిల్లి పిఎస్) లో కూడా పూర్తిగా హెడ్మా ఎన్కౌంటర్ తరహా సమాచారమే ఉండటం ఎన్ హెచ్ ఆర్ సి గైడ్ లైన్స్ ప్రకారం పోలీసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు కాకపోవడం,తటస్థ ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయకపోవడం మొదలైన అనేక అంశాలు ఆధారంగా విచారణ నిమిత్తమై ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. తాను హెడ్మాకు గాని మావోయిజానికి గానీ అనుకూలం కాదని అయినప్పటికీ ఆ ఎన్కౌంటర్ యదార్థంగా జరిగిందా లేక బూటకపు ఎన్కౌంటర్ అనేది ప్రజలకు తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ ఆ ఎన్కౌంటర్ నిజంగానే చట్టబద్ధంగా జరిగి ఉంటే ఆ విషయం అయినా ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసి చట్టబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజా సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అవసరమైతే నేరుగా కోర్టుల్లో లొంగిపోయే అవకాశాన్ని మావోయిస్టులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వం కూడా మావోయిస్టుల లొంగుబాటు లొంగిపోయిన మావోయిస్టులతో పరివర్తన అలాగే పునరావాసం కోసం నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి అమలు పరచాలని సూచించారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అది మావోయిస్టులైన, పోలీసులైన పోలీసులైన అది నేరమేనని, ప్రజాస్వామ్య దేశాల్లో చట్టబద్ధమైన పరిపాలనతో పాటు చట్టబద్ధమైన పోరాటాలే అందరికీ క్షేమకరమని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా బాలసుబ్రమణ్యం జన్మదిన వేడుకలు



**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని భవిత స్కూల్ నందు ఆర్యవైశ్య సంఘం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కే. బాలసుబ్రమణ్యం జన్మదిన వేడుకలు ఆ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పాల్గొని, ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకములు ,చాక్లెట్స్ ,బిస్కెట్స్ ,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.స్కూల్ ఆవరణం నందు మొక్కలు నాటి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు లయన్స్ క్లబ్ ప్రతినిధులు అమరావతి సురేష్, ఇందుకూరి వెంకటేష్,సకల రాజేంద్ర ,బొగ్గరపు కృష్ణమూర్తి, లయన్ కేశవరెడ్డి అమరావతి రామకుమార్ ,సోమశేఖర్, బషీర్ భవిత స్కూల్ టీచర్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ బోధనతోనే ఉత్తమ విద్య

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** డిజిటల్ బోధనతోనే నాణ్యమై విద్యను విద్యార్థులకు అందించగలమని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ తెలిపారు. సోమవారం డిపర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్ కార్యక్రమం అమలులో భాగంగా తిరుపతి జిల్లాలోని ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం పద్మావతి పురం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ బోధనోపకరణాలతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని అన్నారు. శిక్షణ సందర్భంగా, విద్యార్థుల నైపుణ్యాలను వారి వ్యక్తిగత స్థాయికి అనుగుణంగా మెరుగుపరచడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయులు డిజిటల్ టూల్స్ పై అవగాహన పెంచుకుని విద్యార్థులకు ఆ దిశగా నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు, సురేష్, డాక్టర్ సుధాకర్ నాయుడు, సెక్టోరియల్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




### దళితులు బ్యానర్లు తీసివేయడం

## సమంజసం కాదు

**- జై భీమ్ వ్యవస్థాపకులు.. పులి శ్రీకాంత్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ అధికారులు దళితులు బ్యానర్లు తీసివేయడం సమంజసం కాదని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. దళితులంటే సచివాలయం సెక్రెటరీ అశోక్‌కు పట్టదం లేదని యువకులు జన్మదినం సందర్భంగా చెంచులక్ష్మి కాలనీకి పోయే దారిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే కక్ష గట్టి తీసేసిన ఘటన జరిగింది. ఇక్కడ ఇన్ని ఫ్లెక్సీలు ఉండగా దళిత యువకుల ఫ్లెక్సీలే ఎందుకు తొలగించారు అని సెక్రెటరీని ప్రశ్నించగా కమిషనర్ ఆదేశాలతోనే తొలగించామని సమాధానం ఇచ్చారు. ముందస్తు సమాచారం ఇస్తే మేమే తీసేస్తాం అని కాయ్యూర్ శశి తెలిపారు.

### ఎమ్మెల్యే ని కలసిన

## కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వాసుదేవ్

**తిరుపతి, మేజర్ న్యూస్ :** కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసుదేవ్ రాయల్ సోమవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసులు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ ను శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో వాసు దేవ్ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తో పాటు నాగార్జున, హర్షవర్ధన్, భరత్, కిరణ్ లు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర**



**నాయుడుపేట,మేజర్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర అధికారులను హెచ్చరించారు. సోమవారం నాయుడుపేట రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను తాసిల్దార్ రాజేంద్ర స్వీకరించారు.ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో మండల సర్వేయర్ చరణ్ ,శాఖ ఏఈ, హౌసింగ్ ఏ ఈ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తాసిల్దార్ రాజేంద్ర మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపైవిశ్వాసం కలుగుతుందన్నారు.



## రైతు సత్యనారాయణకు ఘన సన్మానం

**తడ మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి వివిధ రకాల దేశీయ వరి విత్తనాలు గో ఆధారిత వ్యవసాయం ద్వారా సాగు చేస్తూ సొంతంగా మార్కెటింగ్ చేస్తున్న రైతు సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. తడ మండలం కాదలూరు రైతు సేవా కేంద్రం నందు సూళ్లూరుపేట వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ తడ సూళ్లూరుపేట దొరవారి సత్రం మండలాల రైతు సేవ కేంద్రం పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో అనుసరించవలసిన పద్ధతులు కషాయాన్ని తయారీ విధానం గురించి రాజీలేని సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నెల్లూరు జిల్లాల డివిజనల్ యాంకర్ రవిచంద్ర ప్రసాద్, సూళ్లూరుపేట ఏడివి కాంచన, ఏవో కిరణ్, స్వామి కొండయ్య, సత్యనారాయణ, షబీనా పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే వెలవెల

**-నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో మొక్కుబడిగా నిర్వహణ**

**పీజీఆర్ఎస్‌కు అధికారులు డుమ్మా.. పలు శాఖల అధికారులు గైర్హాజరు**



**నాయుడుపేట,మేజర్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో కార్యలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొట్టడంతో వెలవెలబోయింది. ఎంపీడీవో సురేష్ బాబు తో పాటు నలుగురు అధికారులు విధులకు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై మండలస్థాయి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. సోమవారం నిర్వహించే పీజీ ఆర్ఎస్ కార్యక్రమానికి అధికారులు మొక్కుబడిగా హాజరవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముగ్గురు అధికారులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కొందరు అధికారులు కేవలం సంతకాలు పెట్టడానికి మాత్రమే వస్తున్నారు. చిన్నచిన్న సమస్యలను పరిష్కరించడంలోనూ నెలల తరబడి జాప్యం చేస్తుండటంతో బాధితులు పదుల కిలోమీటర్లు ప్రయాణించి మండల కేంద్రానికి వస్తున్నారు. ఎంపీడీవో సురేష్ బాబు తో పాటు నలుగురు అధికారులు పాల్గొన్నారు. మిగిలిన అధికారులు హాజరు కాలేదు. సుదూర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు సంబంధిత శాఖల అధికారులు లేకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరిగారు. ఇటీవల అధికారులు హాజరుకావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను పాటించడం లేదని, ఎవరూ సమయపాలన పాటించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా ఎంతో విలువైన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అందరు అధికారులు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.